## ఫీజుల దోపిడీని నివారించాలి



మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 22 జూన్, 2025 | పేజీలు :08

# ఎర్రజెండాకు మరణం లేదు

**నిత్య యవ్వనంగా పోరాట లక్ష్యం**
**కార్మికుల శ్వాసగా కార్పొరేట్ శక్తులపై పోరు కొనసాగిస్తాం**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**






మెయిన్‌లో...

## విద్యుత్ సరఫరా
# నిరంతరాయంగా అందించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యుత్ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ సరఫరా అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో 7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్ అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.లైన్ మేన్ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల పై నుంచి వెళ్ళే హై టెన్షన్ వైర్ల తరలింపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్.ఈ ఎన్.పి.డి.సి.ఎల్ మాధవ రావు, డీఈలు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రూ.287.78 కోట్ల
# రైతు భరోసా నిధులు జమ

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం కింద శనివారం వరకు జిల్లాలోని 263413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానకాలం 2025 సీజన్‌కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 298472 మంది రైతులకు రూ.326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందన్నారు. ఈనెల 16న రెండు ఎకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 168166 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు 6 వేల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44006 మంది రైతుల ఖాతాలలో రూ.65.06 కోట్ల నిధులు, 18, 19 తేదీలలో ఐదెకరాలలోపు సాగు భూమి కలిగిన 26075 మంది రైతుల ఖాతాలలో రూ.53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. శుక్రవారం 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు జమ అయ్యాయని తెలిపారు. తాజాగా శనివారం 8208 మంది రైతుల ఖాతాలలో రూ. 27.97 కోట్ల నిధులు జమయ్యాయన్నారు. గడిచిన ఆరు రోజులలో వరుసగా జిల్లాలోని 263413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమయ్యాయని తెలిపారు.



# ఘనంగా యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నిత్యం సమస్యలతో సతమ తమవుతున్న ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరమని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ప్రపంచ యోగ దే ను నిర్వహించి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, వివి రావు పేట లోని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వ ర్యంలో ప్రపంచ యోగ దే నిర్వహించి, ఆసనాలు వేసి విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరి జీవి తంలో యోగ తప్పనిసరి అని సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నరసయ్య, రమేష్ సాజిత్, గంగా ధర్, పీఈటి విక్రమ్, బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, వివిధ గ్రామాల బిజెపి నాయకులు ఉన్నారు.

## కొత్తపల్లిలో



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్ తీగలగుట్టపల్లి లోని మానేరు హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినో త్సవాన్ని పురస్కరించుకుని యోగా డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల లోని విద్యార్థులకు ప్రముఖ యోగా నిపుణులు, ట్రైనర్ ప్రియాంక యోగాసనాలు, ధ్యానం, ప్రాణా యామం చేయించారు. మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనం తరం యోగా ట్రైనర్ ప్రియాంకను ఘనంగా సత్క రించారు.

## గంగాధరలో



**ప్రజాపక్షం/గంగాధర:** జ్ఞానానికి, శారీరక, మాన సిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఒత్తిడిని తగ్గించేందుకు, ఏకాగ్రతను పెంచేందుకు యోగా ఎంతో అవసరమని యోగా గురువు కముటం నర్సయ్య అన్నారు. శ్రీదత్త సాయి జ్ఞాన మండలి ఆధ్వర్యంలో గంగాధర మండలం మధురానగర్ లోని సురభి కాన్వెంట్ హైస్కూల్లో శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు.వ్యాయామాలు మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి, ధ్యానం ద్వారా ఒకరు తమ గురించి తాము తెలుసుకోవచ్చని, ఉన్నతమైన జ్ఞానం వైపు అడుగులు వేయవచ్చని సూచించారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఏకా గ్రత పెరుగుతుందన్నారు.

## చిగురుమామిడిలో

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** సంపూర్ణ ఆరోగ్యా నికి దివ్య ఔషధంలా యోగా ఉపయోగపడుతుం దని మండల విద్యాధికారి పావని అన్నారు. మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆయుష్ డాక్టర్ అప్సనాలతో కలిసి హాజర య్యారు. యోగా విశిష్టత, ఆవశ్యకతను తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపా ధ్యాయులు రబియా బసిరి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రపంచానికి యోగను పరిచయం చేసిందే భారతదేశ అని ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రతిని ధులు అన్నారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో శని వారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యోగా శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో సూర్య నమస్కారాలతో పాటు పద్మాసనం, చక్రాసనం, నౌకాసనం, భుజంగాసనం, హలాసనం, కపాల బంధనం వంటి పలు రకాల యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరిం చారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, క్లబ్ ప్రతిని ధులు మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినో త్సవం ప్రపంచానికి భారతీయ సనాతన ధర్మం అందించిన గొప్ప బహుమతి అని, యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శారీర కంగా, మానసికంగా తనకు తాను తెలుసుకొని ప్రకృ తితో మమేకమయ్యే ఒక గొప్ప సాధనమని తెలి పారు.ఆధునిక జీవన విధానంలో ఒత్తిడి, మానసిక ఆందోళనలతో సతమతమవుతున్న విద్యార్థులకు మన సును ప్రశాంతంగా ఉంచి అశాంతిని తగ్గిస్తుందని, అంతేకాకుండా విద్యార్థులు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి యోగా ఒక వరం లాగ ఉపయోగప డుతుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్ని కైన క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు విద్యార్థినీ విద్యార్థులకు అరటిపండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, జూపల్లి తిరుమల్ రావు,ఎరబెల్లి సుధీర్ రావు,తమ్మనవేణి సతీష్, పాఠ శాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల తో పాటు పిఈటిలు సత్యం,శివ,సతీష్ మమత,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల కేంద్రం లోని పొంబండబ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన యోగాస నాలు పలువురిని అలరించాయి. బిజెపి ఆధ్వర్యంలో అంతర్జా తీయ యోగా దినోత్సవం వేడు కలు శనివారం జరిగాయి. బిజెపి మండల అధ్యక్షుడు పాలోజు సంతోష్ కుమార్ సమక్షంలో యోగాసనాలు నిర్వహించారు. యోగా ట్రైనర్‌గా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తిమ్మాపూర్ ఖండ కార్యవాస్ ఆవుల కుమార్, వక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సేవా ప్రముక్ మొగిలి సంపత్ యోగా కార్యక్రమా లను నిర్వహించారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు అచ్చ రవీం దర్, తాజా మాజీ ఉపసర్పంచ్ బుధ్ధార్తి మహేందర్, కంది శంకర్, భీమర లక్ష్మణ్, నక్క రాజేందర్, పగ డాల శ్రీనివాస్, పొగాకుల రమేష్, గోలి ప్రతినవ్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు కయ్యం రజనీకాంత్, నమిలికొండ ప్రశాంత్, వెంకటేష్, రాకేష్, బిజెపి కార్యకర్తలున్నారు.

## ముత్తారం లో



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామా లతో పాటు తదితర గ్రామాల్లో అంతర్జా తీయ యోగా దినోత్సవం పురస్కరించు కొని శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలతో పాటు, అంగన్వాడి కేంద్రాల్లో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదం డ్రులు,ప్రజలు,గ్రామ పెద్దలు పాల్గొని యోగ దినో త్సవం విజయవంతం చేశారు. జూన్ 21 వేసవి కాలం ఉత్తర అర్ధగోళంలో సంవత్సరంలో అతి పొడవైన రోజు సమతుల్యత,పునరుద్ధరణకు ప్రతీకగా ఉంటుందని, ఇది యోగా యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబి స్తుందని తెలిపారు. ఇది ఈ ప్రపంచ వేడుకకు సరైన రోజుగా మారిందని, యోగా మానసిక బలం ను, శారీ రక బలాన్ని పెంచుతుందని తెలిపారు. ఇది మనిషి ఏకాగ్రత, స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుంది. ప్రతి రోజు యోగా చేయటం వలన రోగనిరోధక శక్తి,శక్తిని పెంచి, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గి స్తాయి,మనస్సుకు విశ్రాంతినిస్తాయని పలు పాఠశాల లకు చెందిన ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కాగా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠ శాలలో విద్యార్థులు చేసిన పలు యోగ ఆసనాలు పలు వురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుని, ఉపాధ్యాయుల తోపాటు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్ఎండి క్యాంపస్‌లో గల ఫార్మసీ కళాశాలలో శనివారం అంతర్జా తీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యా పక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు యోగాసనాలు వేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.శ్రీశైలం మాట్లాడుతూ యోగా మన దైనందిన జీవితంలో భాగం కావాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.సునీత పలు సూచనలు చేస్తూ సిబ్బంది, విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో విభాగా ధిపతి జియల్ అర్చన, అధ్యాపకులు, సుమారు 100 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

## గంగాధరలో




**ప్రజాపక్షం/గంగాధర:** ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధ రలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సత్య నారాంజనేయ మాట్లాడుతూ యోగాతో ఒత్తిడిని అధిగమించవ చ్చని, మనసును శరీరాన్ని ఏకం చేసుకుని ఆనందకరమైన జీవి తాన్ని గడపవచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్ పిఓ ఎల్.సురేష్, ఏజీ ఎంసి పి.గోపాల్, అధ్యాపకులు జె.ఇందూర, పి.ఇందిర, రాజమ హేందర్ రెడ్డి, రాజు, మహేశ్వర్, ఎ.రాజు, ఆఫీస్ సిబ్బంది, విద్యా ర్థులున్నారు.

## బూరుగుపల్లిలో

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో శనివారం ఎల్లమ్మ టెంపుల్ ప్రాంగణంలో యోగా వేడు కలు నిర్వహించారు. యోగా ట్రైనర్‌గా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విష్ణు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ సిఐ సాగి సుధాకర్ రావు హాజరై యోగా విశిష్టత గురించి తెలియజేశారు. బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్, బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, బిజెపి చొప్పదండి కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, బూరుగుపల్లి మాజీ సర్పంచ్ గడ్డం అంజయ్య, విన్నమనేని సత్యనారాయణ రావు, దళిత మోర్చా అధి కార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, వినుకొండ నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, బిజెపి నాయకులు ఆకుల మనోహర్, గడ్డం జాని, మురళి, డాక్టర్ రాజేశం, దూలం తిరుపతి, సాగి రఘు, బొమ్మకంటి తిరుపతి, విజయ్, శ్రీనివాస్, ప్రశాంత్, మల్లిఖార్జున్, ఆంజనేయులు, బిజెపి నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో

ప్రజాపక్షం/కొత్తపల్లి: కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేష నల్ పాఠశాలలో యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల దరూ యోగా మ్యాట్స్ ఉపయోగించుకుని యోగాసనాలు వేశారు. ముఖ్య అతిథిగా యోగా కోచ్ మల్లిక విద్యార్థులతో యోగా ఆస నాలు వేయించి ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపాల్స్ భార్గవ్, ప్రియదర్శిని, ఉపాధ్యా యులు, విద్యార్థులున్నారు.

## రామడుగులో

**ప్రజాపక్షం/రామడుగు:** మనిషి దైనందిక జీవితంలో ఆరోగ్య రక్ష ణకు యోగా తప్పనిసరి అని బిజెపి మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మోడీ రవీందర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూరెల్ల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, సీనియర్ నాయకులు కట్ల రవీందర్, జిట్టవేని అంజిబాబు, కారుపాకల అంజిబాబు, కడారి శ్రీనివాస్, కలిగేటి ఎల్లన్న, పాకాల రాములు, వేముండ్ల శ్రీనివాస్, దయ్యాల వీర మల్లు, పాదం సాగర్, నరేష్, ఐ.శ్రీనివాస్, డబల్ కార్ ప్రవీణ్, మల్లేశం, లచ్చయ్య, శంకర్, జయపాల్ రెడ్డి తదితరులున్నారు.

# తైక్వాండో క్రీడాకారుడికి పలువురి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన భూసారపు శ్రీనివాస్ గౌడ్ కుమారుడైన భూసారపు వెంకటేష్ అనే విధార్థి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరుగుతున్న నేషనల్ తైక్వాండా పోటీలకు ఎంపికయ్యాడు. రవాణా ఖర్చులు భారమవుతున్న విషయం తెలుసుకున్న గౌడ యువజన సంఘం వారి తరపున రూ.5 వేల నగదు సహాయం అందజేశారు. అదే విధంగా అడ్రస్టా పాఠశాల చైర్మన్ ముద్దం నరేందర్ గౌడ్ రూ.5 వేలు, చొప్పదండి పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్ రూ.5 వేలు కలిపి మొత్తంగా రూ.15 వేలు ప్రోత్సాహకంగా ఆర్థిక సాయం అందించారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె గంగరాజు గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, చేపూరి సత్యనారాయణ గౌడ్, జాగిరి సాగర్ గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, బొడిగె శ్రీనివాస్, బుర్ర హరీష్ గౌడ్, బొడిగె సాయికృష్ణ గౌడ్‌లు పాల్గొన్నారు.



## యోగా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, యోగా గురువు శ్యామ్ జీ, కార్యక్రమ కన్వీనర్ రావుల విజయ్ బాబు, కో కన్వీనర్ గుత్తి కొండ రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి షఫీ, తాళ్ల పాపిరెడ్డి, నల్ల దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

### కరీంనగర్‌లో

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగరంలోని సీతారాంపూర్‌లో గ ల ఐవిహై(సిబిఎస్ఈ) పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఢిల్లీలోని ఆయుష్ మంత్రిత్వశాఖ ఎండిఎన్ఐవై నుంచి శివ మాధవి, సర్టిఫైడ్ వైసిబి లెవెల్ 2 బోధకురాలు ప్రవీణ, ప్రణయ పాల్గొన్నారు. విద్యార్థులతో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల చైర్మన్ పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపాల్ కోల మాలతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

### హనుమాన్ నగర్‌లో

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ స్కూల్‌లో శనివారం బ్లూడే, అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగానికి బ్లూ డే సెలబ్రేషన్స్, హైస్కూల్ విద్యార్థులకు యోగా డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జంగా సునీత మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్లూడే, యోగా దినోత్సవాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కొత్తపల్లిలో

**ప్రజాపక్షం/కొత్తపలి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు యోగా చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లి గ్రామం అమృత సరోవర్‌లో మండల పరిషత్ అధికారులు, స్థానికులతో కలిసి యోగా ఆసనాలు వేశారు.
అనంతరం గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో మొక్కలు నాటారు. ఎంపిడివో సంజీవ్ రావు, ఎంపివో జగన్మోహన్‌రెడ్డి, ఎపివో శోభారాణి, పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సంధర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యమకారుల ఐక్యతా దివస్‌గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సాధన పోరాటానికి గొప్ప సిద్ధాంతకర్తగా స్ఫూర్తిని అందించిన త్యాగధనుడు అని కొనియాడారు. కనవేన శ్రీనివాస్ యాదవ్, ఆరె రమేష్ రెడ్డి, రావుల రాజబాబు, పెద్ది కుమార్, మాదారపు రత్నాకర్, వంగ రామకృష్ణ, గంగారపు మహేష్, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, గైకోటి రాజు, ఆకినపల్లి వెంకటేష్, ఉప్పు దుర్గయ్య, బైరెడ్డి రవీందర్ రెడ్డి, రామ్ రవి, రాజేరు, మల్లేష్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి ముఖంలో ఆనందం..!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తొలి సీఎం కెసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ముఖంలో ఆనందం ఉండేదని, నేడు ఆ సంతోషం ఎక్కడ కూడ కనపడటంలేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రహ్మణపల్లిలో తెలంగాణకు కెసీఆర్ పాలన శ్రీరామరక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ, కెసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ల పోరాటం సాగించి తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా స్వరాష్ట్రాన్ని సాధించి కారణజన్ములైన మహోన్నత వ్యక్తి కెసీఆర్ అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి దేశంలోనే రికార్డు సృష్టించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపించాలని పార్టీ శ్రేణులను కోరారు. బిఆర్ఎస్ అంతర్గాం మండల అధ్యక్షుడు కోల సంతోష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కౌశిక హరి, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఆముల నారాయణ, నాయకులు బండారి ప్రవీణ్‌కుమార్, కొల్లూరి సత్య సతీష్, మెరుగు పోషం, గంగాధరి రాములు, ధర్ని రాజేష్, సతీష్, సందెల మల్లయ్య, అర్శనపల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన రత్నసాగర్ కోచింగ్ సెంటర్ విద్యార్థి



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థి చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ఎంపికయ్యారు. ఈ మేరకు రత్నసాగర్ కోచింగ్ సెంటర్ విద్యార్థి జాతరగొండ అనురాగ్ విద్యాలయ సమితి ప్రకటించిన రెండవ దశ ఫలితాలలో నవోదయకు ఎంపికయ్యారు. మొదటి దశలో ప్రకటించిన ఫలితాలలో పెరుమాండ్ల ప్రవస్తి నవోదయలో ప్రవేశం పొందారు. దీంతో రత్నసాగర్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా రత్నసాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు భక్తు సాగర్ , డైరెక్టర్ సంభోజి శేఖర్‌లు ప్రత్యేకంగా అభినందించారు. తమ కోచింగ్ సెంటర్‌లో నవోదయ శిక్షణతో పాటు ఐఐటి, పాలిసెట్ శిక్షణ సైతం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టు హేయమైన చర్య



**ప్రజాపక్షం/జమ్మికుంట:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వరంగల్ జిల్లా సుబేదారి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని కరీంనగర్ జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఓటు వేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని , తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాడని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. అతి చిన్న వయస్సులోనే ఎమ్మెల్సీగా , ప్రభుత్వ విప్‌గా , ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన కౌశిక్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడాన్ని సహించలేక తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, ఇలాంటి కేసులకు కౌశిక్‌రెడ్డి భయపడడని అన్నారు. బేషరతుగా ఆయనపై పెట్టిన కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



**ప్రజాపక్షం/రామడుగు:** కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ తండ్రి పులి పరశురాములు గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల బిజెపి నాయకులు శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం పర్శరాములు గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్, మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అన్ని అనుమతులు ఉండాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు ఉండాలని ఎంఈవో రవీందర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండల ఎంఆర్‌సి కార్యాలయంలో శనివారం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎంఈవో రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పని నియమాలను పాటించాలని, ఫీజుల పట్టికలను, పాఠశాలలకు సంబంధించి అన్ని అనుమతులు కాపీలను ఎంఆర్‌సీ కార్యాలయంలో సోమవారం వరకు అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే పాఠశాలలు పనిచేయాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని, కనీస అభ్యసన సామర్థ్యాలను పొందాలన్నారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో విద్యార్థుల డేటా నమోదు చేయాలని చెప్పారు. సమావేశంలో ఆయా పాఠశాలల కరెస్పాండెంట్లు, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగ అభ్యాసకులు గుంటుక శివరాజం అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మెట్‌పల్లి కి చెందిన వివేకానంద యోగా కేంద్రం శిక్షకులు గుంటుక రాజారాం అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు యోగ పై అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థుల చేత పలు ఆసనాలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగా ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, యోగా సాధనలో మెళకువలను విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి , తులసి వేణుగోపాల్, కల్లూరి నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులుగా ఎం.ఎ.హెచ్. జావెద్ నియామకం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షునిగా ఎం.ఎ. హెచ్. జావెద్ ను నియమించినట్లు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహిద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా జిల్లా అధ్యక్షునిగా నియామకమైన జావెద్ జమాతే ఇస్లామీ హింద్ కార్యక్రమాలను ప్రజల్లో ముందుకు తీసుకెళ్లి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా నూతనంగా ఎన్నికైన జావెద్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన జమాతే ఇస్లామి హింద్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# నాసిరకంగా సిసి రోడ్డు, పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ ఆనుకుని ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణం పూర్తిగా నాణ్యత లోపించిందని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన కనీస పట్టించుకోవడంలేదని బిజెపి నాయకుడు మార్గొండ మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజన్న రత్నాపూర్ గ్రామానికి మంజూరైన సిసి రోడ్డును మల్లాపూర్ పొలిమేర ఆనుకుని ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ అధికారుల అనుమతి లేకుండానే పూర్తిగా నాసిరకంగా నిర్మించాలని దీనిపై ఎస్సారెస్పీ ఈఈ, డిఈ, స్థాయి అధికారులకు, పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నిర్మాణానికి గ్రామపంచాయతీ సిబ్బందిని, ట్రాక్టర్ను ఇష్టానుసారంగా వారం రోజులపాటు వాడుతున్నారని, ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శులు ఫిర్యాదు చేసిన తామేమి చేయలేదన్నట్టుగా చేతులు దులుపుకున్నారన్నారు. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం నాసిరకంగా




నిర్మాణం చేపట్టి బిల్లులు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, సంబంధిత అధికారులు కూడా సదరు నాయకునికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. అధికారులు పర్యవేక్షించి నాణ్యత లేని నిర్మాణం, అనుమతి లేని నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / చందుర్తి:** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రం లోని కేజీబివీ పాఠశాలలో చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు , ఎస్ఐ రమేష్ సిబ్బందితో పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా చేశారు.యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి దూరమవ్వడం, మంచి ఆరోగ్యం ,మానసిక ధృడత్వం వంటి అంశాలు, యోగ ప్రాముఖ్యతను సీఐ వెంకటేశ్వర్లు విద్యార్థులకు వివరిస్తూ యోగా నిత్య జీవితం లో భాగం చేసుకోవాలని సూచించారు.అలాగే నషా మక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మాధకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు , ఎన్‌డిపిఎస్ చట్టం గురించి వివరించి మాధకద్రవ్యాల అవగాహణ పోస్టర్ ని ఆవిష్కరించారు.

### సుల్తానాబాద్‌లో

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఏంటిదిస్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రారంభించగా,ఇందులో భాగంగా యోగ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రత్యేక యోగాసనాలపై యోగా నిపుణులు భానుజీ,ఆనందం, కట్ల రాజమౌళి, దేవర కొండ ప్రకాష్,గంధం రాజేష్ లు శిక్షణ ఇచ్చారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఐల రమేష్,మంద శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు అమీర్ శెట్టి రాజలింగం సభ్యులు సుంక వేణు, చొప్పరి సుమన్,కామని శ్రీకాంత్, ఎలిగేటి రమేష్, ఎలగందుల మల్లేశం, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ అధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి పట్టణానికి చెందిన యోగా మాష్టర్ యెల్లే మల్లేశం వివిధ యోగ ఆసనాలు నేర్పించి వ్యాయామం చేయించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శరీరం లోని అన్ని అవయవాలకు వ్యాయామం జరుగుతుందని, ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య , ఎజీపీ దూడం ఆంజనేయులు న్యాయవాదులు టీ.కే సత్యనారాయణ, మాడూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, వోడ్నాల రవీందర్ శివ కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

**ప్రజా పక్షం/ ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ ఎలా ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అమ్మకపేట ప్రభుత్వ పాఠశాల, డబ్బా ప్రభుత్వ పాఠశాల, ఎర్రపూర్ తండా ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్యన కృష్ణారావు జన్మదినం సందర్భంగా ఎలా వెంకటరెడ్డి, గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు అమ్మక్కపేట ప్రభుత్వ పాఠశాలలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా వెంకటరెడ్డి విద్యార్థులకు టై, బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసా రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, వి.డి.సి చైర్మన్ జనశంకర్, నాయకులు దేశెట్టి జీవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఏకరూప దుస్తువులు, పార్టీ పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తువులతో పాటు పాఠ్యపుస్తకాలను శనివారం ఎంపీడీవో సురేష్ ,మండల విద్యాధికారి హరిప్రసాద్ తోపాటు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా



డుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమాలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, ప్రభుత్వం నుంచి ఉచితంగా సరఫరా ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ మాట్లాడుతూ... కస్తూర్బా గాంధీ హాస్టల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సుక్షితమైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను భోదించడం జరుతుందన్నారు.ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## యుద్ధాన్ని వ్యతిరేకిస్తు వామపక్ష ప్రజాసంఘాలు నిరసన

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** అంబేద్కర్ పూలే వామపక్ష ప్రజాసంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో అమెరికా సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా ఇజ్రాయిల్ స్వతంత్రంగా ఈ యుద్ధం చేయడం లేదు అమెరికా మద్దతుతోనే పాలస్తీనా ఇరాన్ దేశాల పైన ఇజ్రాయిల్ యుద్ధం చేయడానికి ఖండిస్తున్నాం బలహీనంగా ఉన్న పాలస్తీనా శరణార్థుల పైన ఇజ్రాయిల్ యుద్ధ కాండ అంతర్జాతీయ విధానాలను ఉల్లంఘించడం అవుతుందని పాలస్తీనా దేశంలోని సామాన్య ప్రజల నివాసాలపై చిన్నారులను మహిళలు అని చూడకుండా బాంబులు వేసి పంపుతుండటం ఏ రకమైన మానవ చర్యగా అనుకోవాలి ప్రశ్నిస్తున్నాము. యుద్ధం మాదంతో సామాన్య ప్రజలను బలిగొంటూ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తూ ప్రపంచ దేశాలపై అమెరికా అజమాయిషీ చెలాయించాలని చూస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించక తప్పదని ఈ సందర్భంగా అమెరికా ఇజ్రాయిల్ దేశాలను హెచ్చరిస్తున్నాం. భారతదేశ బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకించకపోవడం పై బీజేపీ ప్రభుత్వ హస్తం ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాలస్తీనా దేశంపై జరుగుతున్న మరణకండను అడ్డు




కోకపోతే మన మానవ సామ్రాజ్యవాదం మానవ విలువలు లేని సామ్రాజ్యవాదంగా ఏర్పడుతుందని అమెరికా యూరప్ దేశాల ఉన్నపళంగా యుద్ధాన్ని ఆపకపోతే ఆఫ్రికాలజనే ఆసియా ఖండంలో కూడా యుద్ధం పరిణామాలు ఎక్కువైపోతున్నాయి. యుద్ధాల వలన ప్రపంచ ఆర్థిక వనరులు ఎవరికి అందుబాటులో ఉండకుండా ప్రపంచంలో అన్ని దేశాలు అనుబంబులను తయారుచేస్తూ ప్రపంచ దేశాలు ఒకటికి ఒకటి యుద్ధం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలలోని ప్రజలు ప్రజా సంఘాలు నిరసన తెలుపాలని జగిత్యాల జిల్లా అంబేద్కర్ పూలే వామపక్ష ప్రజాసంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పిలుపు నిస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో వెన్న సురేష్ సిపిఐ. చింతా భూమేశ్వర్సి సిపిఐ. ఎమ్ఐ పొన్నం రాజ మల్లయ్య. జాక్. విట్టల్ నారాయణ. భారత్ బచావో. వేల్పుల ప్రమోద్ కుమార్. అంబేద్కర్ సంఘం. మీరు కాజామల్. మైనార్టీ సెల్.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరే జయశంకర్ సార్

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజున పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే సంకల్పంతోనే పనిచేశారని, మన నిధులు మన నీళ్లు మన ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే ఉండాలని వారు నిత్యం తపించారన్నారు. తెలంగాణలో ప్రతి ఒక్కరం ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు లైసెట్టి బిక్షపతి, వెన్నం రవీందర్, పహీం, కొమురయ్య, నాగరాజు, దాసరి శ్రీనివాస్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## జోగులాంబ దేవిని దర్శించుకున్న గ్రంథాలయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో ఐదవ శక్తిపీఠమైన గద్వాల జిల్లా జోగులాంబ దేవిని పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోగులాంబ దేవి దయతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు పడి పాడిపంటలు బాగా పండి రైతన్న అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు వారు తెలిపారు. వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందునూరి పోశయ్య పలువురు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ 14వ వర్ధంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ )సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కని ..తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని ,తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ,చేసిన పోరాటాలు చిరస్మరణీయమని ,ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ప్రజా సేవలో నిమగ్నమవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య ,మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్ ,భాస్కరాచారి ,లక్ష్మ ణ చారి,శంకరయ్య,సత్యనారాయణ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన చెల్కల కాంతయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పరామర్శించారు. అనంతరం మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సింగిల్విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, తోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడిగా ఖలీల్ అహ్మద్

**ప్రజాపక్షం/ మంచిర్యాల** : జమాతే ఇస్లామీ హింద్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఖలీల్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ విషయాని పెద్దపల్లి పట్టణ అద్యక్షులు ఎం.ఎ మోహిద్ తెలిపారు. ఈ సందర్భంగా మోహిద్ మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఖలీల్ అహ్మద్ జమాతే ఇస్లామీ హింద్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ఖలీల్ అహ్మద్ తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జమాతే ఇస్లామి హింద్ పెద్దలందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ హాజీపూర్** : హాజీపూర్ పోలీస్, ఉపాధ్యాయుల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సం ఘనంగా నిర్వహించారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యపరమైన జీవన శైలిని అవర్చుకోవడం, శారీరక, మానసిక లాభాలు ఉన్నాయని, ఒత్తిడిని తగ్గిస్తుందని, జ్ఞాపకశక్తి మెగురుపడుతుందని పిల్లలకు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు, డయల్ 100, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, పిల్లలపై నేరాలు, మాదకద్రవ్యాలు మత్తు పదారాథల నిర్మూలన అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు బన్న రవీందర్ , పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, షీటీం సభ్యులు సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

## జన్నారంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/ జన్నారం** : జన్నారం మండల కేంద్రంలో శనివారం రోజున అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యోగ గురువు ప్రవీణ్ సుమారు వందమందికి పైగా యోగపై అవగాహన కల్పిస్తూ యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో ఒక భాగం అయిందని ప్తరీ రోజూ యోగ చేయడం వల్ల మానసిక ఒత్తిళ్లు దూరమవుతాయని ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ రోజూ యోగ తప్పకుండా చేయాలని సూచించారు.

## చర్చకు రాకుండా ముఖం చాటేసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ వాంకిడి** : కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లు అవకతవకల గూర్చి బహిరంగ చర్చకు వస్తానని చెప్పి ఎవరు కూడా రాలేదని బిజెపి యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బిజెపి పార్టీ నాయకులందరూ వాంకిడి ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉన్నాము కాని నిన్న విసిరిన సవాలును ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు బహిరంగ చర్చకు రాలేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వారి బంధువులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చారు కాబట్టి వాళ్లు సమాధానం చెప్పలేక ఎంపిడిఒ కార్యాలయం వద్దకు రాలేదని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ గ్రామ కమిటిలో సభ్యులుగా ఉన్న వ్యక్తులకు భూస్వాములకు , వారి బంధువులు, అన్నదమ్ముల పేర్లను మాత్రమే రాసుకున్నారని కాని అర్హులైన నిరుపేదలకు మొండి చేయి చూపించారని కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే నిరుపేదలకు ఇండ్లు ఇచ్చినట్లు చూపించాలని కానీ వాళ్ల నాయకులకు ఇవ్వడం కాదు ఇందిరమ్మ ఇళ్ల అవకతవకల విషయంలో సోమవారం రోజు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాంకిడి అధ్యక్షులు చీదర్ల నరేశ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వనపర్తి సదాశివ్, బిజెవైఎం వాంకిడి మండల అధ్యక్షులు మండోకర్ వికాస్, నాయకులు నారేందర్,గణేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనతో సమాజ శ్రేయస్సు

### సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిదర్ రెడ్డి



**ప్రజాపక్షం/ మందమర్రి** : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సింగరేణి పాఠశాల మైదానంలో సామూహిక యోగ సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. యోగతో శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యమని తెలుపుతూ పోలీస్ శాఖ వారు మాదకద్రవ్యాల నిరోధ వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విశేషంగా ఆకట్టుకుంది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ యోగా మనసుకు ప్రశాంతతను శరీరానికి ధృడత్వాన్ని ఇస్తుందని కానీ నేటి యువత మాదకద్రవ్యాల బారినపడి అనారోగ్యాన్ని తెచ్చుకుంటూ విలువైన భవిష్యత్తును కుటుంబాల ఆనందాన్ని పోగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం దేవేంద్ర మాట్లాడుతూ ఒక దినోత్సవం వంటి మంచి రోజు ఈ వేదికపై మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం అభినందనీమని పోలీసులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్ఐ, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, సాధకులు , ప్రజలు పాల్గొన్నారు.

## యోగా డే సందర్భంగా వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో

# అమృతాహారం పంపిణీ



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్** : మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో 11వ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శనివారం వైశ్యభవనంలో యోగా సాధకులకు అమృతాహారంను పంపిణీ చేశారు. ప్రధాని మోడి పిలుపులో భాగంగా యోగా దినోత్సవంను స్థానిక వైశ్యభవనంలో మంచిర్యాలలో నిరంతర యోగా సాధకులు అష్టోత్తర యోగాపీట్, వివేకానంద యోగా ట్రస్టు, బాలుర ఉన్నత పాఠశాల ఫిట్‌నెస్ టీం సభ్యులు తమ తమ యోగాసాధనలను కన్నుల పండవగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు యోగ సాధనలను నిర్వహించి అనంతరం మాట్లాడుతూ, నిత్య యోగ సాధన వల్ల ఆరోగ్యంను పరిరక్షించుకోవడంతో పాటు ఆయుష్షను పెంచుకోవచ్చని సూచించారు. కలుషిత వాతావరణంలో మంచి ఆహారంతో పాటు అనారోగ్యపాలు కాకుండా నడకతో పాటు యోగ నిత్యం సాధన చేయాలని సూచించారు. వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని యోగాడే రోజున అమృతాహారాన్ని అందించి ఆరోగ్యానికి కావాల్సిన ఆహారాన్ని అందరికి అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్, వనితక్లబ్, కపుల్స్‌క్లబ్, టీచర్స్‌క్లబ్, బిజోన్ క్లబ్ ల నాయకులు అమృతాహార దాత పాత రమాదేవి కృష్ణమూర్తిలను సత్కరించారు. అనంతరం యోగా గురువులు గుండా విజయ్‌కుమార్, శ్రద్ధ, శ్రీనివాస్‌రెడ్డి, ముక్తా వేణుగోపాల్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో వాసవి క్లబ్స్ అంతర్జాతీయ డైరెక్టర్ కొండ చంద్రశేఖర్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ దొంతుల ముఖేష్, రీజియన్ ఛైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, సెక్రటరి నలుమాసు ప్రవీణ్, జోన్ ఛైర్మన్‌లు రావుల సత్యనారాయణ, మేడి లావణ్య, తాటిపెల్లి సాయివర్థన్, క్యాబినెట్ అధికారులు దైద సరిత, పాత సాయిసూరజ్, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మల్యాల సంగీత, కపుల్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల్ల సూర్యనారాయణ, టీచర్స్‌క్లబ్ అధ్యక్షుడు కాసం మల్లిఖార్జున్, బిజోన్ క్లబ్ అధ్యక్షురాలు నూక రమాదేవితోపాటు అన్ని వాసవిక్లబ్స్ కార్యదర్శులు, కోశాధికారులు, నాయకులు పాల్గోన్నారు.

## మానసిక సమతుల్యానికి యోగా ఒక సాధనం



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్** : పరిపూర్ణమైన శారీరక, మానసిక సమతుల్యానికి యోగ ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిఎం కార్యాలయంలో డిజిఎం(ప) ఎస్ అనిల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత వారం రోజులుగా జిఎం కార్యాలయంలో యోగా శిక్షణ ఇస్తున్న యోగాచార్యులు సాంబయ్యను జిఎం శ్రీనివాస్ శాలువా, బహుమతితో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏరియా రక్షణాధికారి విజయ్‌కుమార్, డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటి ప రోగ్రామర్ శ్రీనివాస్, డివై పిఎం రాజేష్, సీనియర్ పిఒలు పి కాంతారావు, మురళి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఎడ్యుకేషనల్ సంస్థల్లో కొత్త కోర్సులకు అనుమతులు

**ప్రజాపక్షం/ మందమర్రి** : స్థానిక సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేట్ జిఎం విద్య, ఎడ్యుకేషన్ సొసైటి సెక్రటరీ శ్రీనివాసరావు సింగరేణి విద్యా సంస్థల్లో ప్రవేశపెట్టబోతున్న కొత్త కోర్సుల గురించి వివరించారు. సెక్టర్ 3 ఎయిట్ ఇంక్లైన్ కాలనీలో సిబిఎస్ఇ సిలబస్‌తో పాఠశాల ప్రారంభం, కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో బిఎస్‌సిలో ఎఐఎంఎల్ కోర్సు బిబి ఎ కోర్స్, సింగరేణి పాలిటెక్నిక్‌లో డిప్లొమా ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ కోర్సును, జైపూర్ ఎస్ టిపిటిలో సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభం లాంటి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం 2025 నాటికి సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కళ్యాణి ఖని, సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెంలకు గోల్డ్ జూబ్లీ ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావుతో పాటు హెడ్మాస్టర్ జె. పురుషోత్తం, ఇంచార్జి హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వ విదార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/ మంచిర్యాల** : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థులతో యోగా విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ యోగా ప్రత్యేకతను, యోగాభ్యాసం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఎజిఎం అరవిందరెడ్డి మాట్లాడుతూ ప్రాణాయామం, సూర్యనమాస్కారాల గురించి వివరిస్తూ యోగాభ్యాసం గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్, సి ఇంచార్జ్, బిపిఎల్ ఇన్‌చార్జ్, సీనియర్ పిఇటి రాజేందర్, ఇతర పిఇటిలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/ మందమర్రి** : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏరియాలోని అన్ని గనులలో డిపార్ట్మెంట్‌లో, జిఎం కార్యాలయంలో పెద్ద ఎత్తున యోగ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ ఉద్యోగులకు అధికారులకు, నాయకులకు, కార్మికులకు యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత ఈరోజు ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ చేసినట్లయితే ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఇమ్యూనిటి పెంచుకోవడం ఇన్ఫెక్షన్ రాకుండా చూసుకోవాలంటే యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, మందమర్రి ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం. వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సిఎంఒఎఐ అధ్యక్షులు రమేష్, సీనియర్ పిఒ శంకర్, ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరి హెచ్ ఓడిలు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారం గ్రామంలో యోగా డే

**ప్రజాపక్షం/ మందమర్రి** : డిఆర్‌డిఒ పిడి, ఎంపిడిఒ, ఎంపిఓ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల తోటి పోన్నారం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈదే లింగయ్య మాట్లాడుతూ ప్రతీరోజు ఒక గంట యోగ చేస్తే ఆరోగ్యంతో పాటు మానసిక రసంతులు చేకూరుతుందని చెప్పారు. యోగ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి హామీ లేబర్ ఇంచార్జి తిరుపతి, సత్తయ్య, వెంకటరాజు, సుజాత, రాజమణి, లక్ష్మి , దీప, మల్లయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించి ఎంపిడిఓ

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను శనివారం కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కెనాల్ నుంచి పంట చేనులకు వెళ్లే మట్టి రోడ్డు పనిని పరిశీలించారు. ఉపాధిమామీ కూలీలకు రోజు వారి వేతనం గిట్టుబాటు అయ్యే విధంగా (రోజుకు రూ. 307) రూపాయలు పొందే విధంగా పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. అనంతరం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూలీలతో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ దేవేంద్ర, పంచాయతీ కార్యదర్శి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ గురువయ్య, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌కు కలిసిన మాజీ జడ్పి చైర్మన్



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ నూతన తహసీల్దార్ మధుకర్‌ను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణా రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాగజ్‌నగర్ మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, రాజేశ్వర్, వెంకన్న, రైస్ అహ్మద్‌తో పాటు పలువురు ఉన్నారు.



# పాఠశాలలో యోగా దినోత్సవం..

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : అంతర్జా.తీయ యోగ దినోత్సవాన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనగిరి నరేందర్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆసనాలు వేయించి వారికి యోగ విశిష్ఠతను వివరించారు.భారతదేశం విశ్వగురువుగా మారిందనడానికి నిదర్శనం అంతర్జాతీయంగా 200 పైగా దేశాలు యోగాను నిర్వహించుకోవడమేనని అన్నారు.యోగా మన దేశ,సంస్కృతి,సాంప్రదాయాల్లో భాగమని,యోగతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని విద్యార్థులకు విరవించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్,శేఖర్,శంకర్,కిషన్ ప్రసాద్,రవికుమార్,లక్ష్మ ణరావు,స్వప్న శోభా రాణి,రమేష్, గంగాధర్,సృజన,జాన్సిరాణి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ మహిళలను అక్రమంగా రవాణా

# చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నక విజయ్‌కుమార్



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : ఆదివాసి మహిళలను అక్రమంగా మభ్యపెట్టి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నక విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసం మహిళలను అక్రమంగా తరలిస్తున్న సంఘటన చాలా భాధాకరమని, ఆదివాసి మహిళలు కనిపించక ఇన్ని రోజులు గడుస్తున్న ఆధార్ కార్డు అప్డేట్ చేసిన తరువాత ఇప్పుడు బహిర్గతమైన తరువాత పోలీసులకు తెలియడం బాధాకరమన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సైతం పట్టించుకోకుండా ఉండటం ఆదివాసులపై ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా నిందితులపై పిడి యాక్ట్, ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటి కేసులు వేసి కఠిన శిక్ష వేయకుంటే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వము..



ప్రజాపక్షం/నేరడిగొండ : మండలంలోని కిష్టాపూర్ రోల్ మామడ పరిధిలోని గురు బాబా మందిరం వద్ద నూతన కాశీయ మాత మందిర నిర్మాణానికి భక్తులు అడిగిన వెంటనే అధికారులతో మాట్లాడి ప్రోసీడింగ్ కాపీని అందజేసిన బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్,శనివారం మందిరం నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పాలనలో అందరికి ఫలాలు దక్కే విధంగా పాలన జరుగుతుందని దానికి నిదర్శనమే ఇంత త్వరగా మంజూరైన నిధులు అన్ని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల ప్రభుత్వమే చెప్పుడుండది చేసి చూపెడతామని అన్నారు.ఆయనకు భక్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ 3 లక్షల 65 వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,సద్దాం మౌలానా కపిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అదనపు కలెక్టర్ కీలక ఆదేశాలు..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు.శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ నిర్వహించిన వీడియో కన్ఫరెన్స్ అనంతరం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ రెండో దశ ఇండ్లకు సంబంధించిన మార్కింగ్,గ్రౌండింగ్ పనులను ప్రతి రోజు పర్యవేక్షిస్తూ త్వతితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన స్థలాల్లో నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ,పనులపై అధికారులు స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) లబ్ధిదారుల ఓటిపి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఇందుకోసం వార్డు స్థాయి అధికారులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.పట్టణాల్లో నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులందరూ నివేదికలు సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్,గృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : జిల్లాలో వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వనమహోత్సవం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,కాలానుగుణ వ్యాధుల నివారణ తదితర అంశాలపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో ప్రత్యేకంగా స్థలాలను ఎంపిక చేసి,గుంతలు తవ్వించి సోమవారం లోగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని,ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున అందించాలని సూచించారు.మండలాల వారీగా మార్కింగ్ వివరాలను సమీక్షించారు.వానాకాలం నేపథ్యంలో పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో జ్వరాలు, డెం గ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి నివారనకు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలని,ఫాగింగ్ లార్వా నిర్మూలన చర్యలతో పాటు ఆసుపత్రుల్లో సరిపడా మం దులు,కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు.గతంబలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక చర్య లు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీపీఓ శ్రీనివాస్,డీఎంహెచ్ఓ రాజేందర్,ఇన్‌చార్జ్ డీఆర్డీవో నాగవర్ధన్,సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్,శ్రీనివాస్,మోహన్ సింగ్,మున్సిపల కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ తోటలతో గెలల కటింగ్‌పై అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/ జన్నారం : జన్నారం మండలంలోని దేవుని గూడా గ్రామంలో ఉన్న ఆయిల్‌పామ్ తోటల రైతులకు గెలల కటింగ్‌పై అవగాహన సదస్సును అగ్రికల్చర్ జిల్లా అధికారి కె. సహజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటల వలన రైతులకు లాభాలు వస్తాయని, రైతుల ఆయిల్‌పామ్ తోటలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా గెలల కటింగ్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బాపిరెడ్డి, గోపాల్‌రెడ్డి ఆయిల్ పామ్ తోటలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఈసిఓ ఉదయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మల్లేష్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మార్పులు చేసిన బైక్ సైలెన్సర్లపై ప్రత్యేక తనిఖీలు

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటర్ సైకిళ్లలో అక్రమంగా మార్పు చేసిన సైలెన్సర్లపై ప్రత్యేక తనిఖీలు చేపడతామని ఆసిఫాబాద్ ఎస్‌హెచ్‌ఓ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధిక శబ్ధం వినిపించే మోటర్ సైకిల్ సైలెన్సర్లు ఉంటే వెంటనే తొలగించాలని, చట్టబద్ధమైన సైలెన్సర్‌ను తిరిగి అమర్చించుకోవాలని, లేనిచో ఇలాంటి వాహనాలు కనిపిస్తే జరిమానాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో యోగా డే



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని మంజూలాపూర్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు పలు రకాల యోగాసనాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సిద్ధ పద్మ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధాయయులు హేమలత,సంతోష్ కుమార్ ,రాజేందర్,చట్ల శ్రీనివాస్,సురేందర్,మోరే శ్రీనివాస్,మసియుద్దీన్,సత్తయ్య,ఆశా కిరణ్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రజాపక్షం/బైంసా : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భందగా బైంసా పట్టణంలోని జయశంకర్ కాలనీలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.అదేవిధంగా బంగారు తెలంగాణ ఏర్పాటు కోసం తన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లే బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ బైంసా పట్టణ అధ్యక్షుడు గోపాల్ కోశాధికారి అశోక్ చారి కృష్ణమూర్తి బెజ్జంకి శ్రీనివాస్ దశరథ్ వెంకటేష్ కలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 10 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసలే వర్షాకాలం పిల్లల వచ్చి పోవడానికి ఇబ్బంది పడకుండా ఈ రోడ్డు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న నాకు తెలపాలని మీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాథోడ్ సజన్,పండరి,పవర్ సంతోష్,శివారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మహేందర్ రెడ్డి,పాఠశాల ఎస్ఓ రజిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో యోగా భాగం కావాలి...




**ప్రజాపక్షం/కుంటాల :** ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కాసు నవీన్ అన్నారు.శనివారం కుంటాల మండల కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు పలు రకాల యోగ ఆసనాలు వేయించారు.యోగ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా సృజన విద్య నిలయం ప్రిన్సిపాల్ కొత్త కాపు గంగన్న మాట్లాడుతూ..యోగా అనేది నిత్యజీవితంలో ఎంతో ఉపయోగకరమైన ఆరోగ్యంగా ఉండడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉదయం వేళలో యోగాసనాలు వేసి తమ ఆరోగ్యాన్ని తానే కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లింబాద్రి,పంచాయతీ సెక్రెటరి రాజబాపు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను పనిలో చేర్చుకోవద్దు



**ప్రజాపక్షం/ దండేపల్లి :** బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లక్షెట్టిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ కాసమల్ల హెచ్చరించారు .శనివారం దండేపల్లి మండలం కన్నెపల్లి పరిధి మదర్ థెరిసా పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. బాలల హక్కుల చట్టంపైఅవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సత్తన్న, న్యాయ వాదులు సురేందర్, రాజేశ్వరరావు, శ్రీధర్, పద్మ, చాతరాజు శివ, ప్రిన్సిపాల్ ఉన్నారు.

## నూతన మంత్రులను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బైంసా :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే నూతనంగా మంత్రి పదవులు స్వీకరించిన నాయకులను ముధోల్ శాసన సభ్యులు పవర్ రామారావు పటేల్ మార్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాద్‌లోని డా.బి.ఆర్.అం బేద్కర్ సచివాలయంలో,నూతన మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మ ణ్ రెడ్డిలకు అయన శుభాకాంక్షలు తెలియజేస్తూ కలిసి పుష్ప గచ్చం అందించారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు కూడా పాల్గొన్నారు.

## కోర్టు డ్యూటీ ఆఫీసర్ల ప్రతిభకు గుర్తింపు ..

లోక్ అదాలత్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు (సిడిఓలు),అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు (ఎపిపిలు) నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ప్రశంసా పత్రాలను అందజేశారు.కేసుల పరిష్కారంలో విశేష కృషి నిర్మల్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విచారణలో ఉన్న,కోర్టు పరిధిలో ఉన్న కేసుల పరిష్కారంలో ప్రత్యేక కృషి చేసిన పోలీస్ అధికా రులు. సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ లోక్ అదాలత్‌లో మొత్తం మూడు వేలకు పైగా కేసులు వివిధ విభాగాలలో రాజీ పద్ధతిలో పరిష్కరించబడ్డాయి.ఈ కేసుల పరిష్కారంలో పోలీస్ శాఖలోని ఐదుగురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,ముగ్గురు లైజెనింగ్ ఆఫీసర్లు,27 మంది కోర్టు కానిస్టేబుళ్లు విశేష కృషి చేసి ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించారు.ఎస్పీ పశంసలు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ కష్టపడి పని చేసి ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది.ఎటువంటి బాధతను అప్పగించినా మన పోలీస్ సిబ్బంది పూర్తి నిబద్ధతతో పని చేస్తారు.వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందజేశాం అని పేర్కొన్నారు.భవిష్యత్ కార్యాచరణకు ప్రేరణ ఎస్పీ స్వయంగా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని,లోక్ అదాలత్ వేదికగా ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడంలో పోలీసుల పాత్ర మరింత బలపడుతుందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్,నిర్మల్ ఏఎస్పీ రాజేష్‌మీనా ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,ఆర్ఐలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,లైజెనింగ్ ఆఫీసర్లు,కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఖానాపూర్‌లోనే నిర్మించాలి..

ఇంటిగ్రెటెడ్ స్కూల్ కొరకై సాధన కమిటీ



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఖానాపూర్ నియోజకవర్గానికి ఇటీవల మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఖానాపూర్ పట్టణంలోనే ఏర్పాటు చేయాలని ఇంటింగ్రెటెడ్ స్యూల్ సాధన కమిటీ నిర్ణయించింది.శనివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో మండల అఖిలపక్షం నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఖానాపూర్ పట్టణంలోనే ఏర్పాటు చేసేలా అఖిలపక్షం నాయకులు ఇంటిగ్రెటెడ్ స్కూల్ సాధన కమిటీని ఏర్పరుచుకుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ బాధ్యులు,సభ్యులు మాట్లాడుతూ ఇంటిగ్రెటెడ్ స్యూల్ ను ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఏర్పాటు చేసే దాకా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అన్నారు.స్కూల్ సాధన కమిటీ గౌరవ అధ్యక్షులుగా సాగి లక్ష్మ ణ రావు,కన్వీనర్ గా నంది రామయ్య,కో కనివ్వనర్లుగా ఆకుల శ్రీనివాస్,బీసీ రాజన్న,కొండాడి గంగరావు,ప్రధాన కార్యదర్శి కాశవేని ప్రణయ్,కోశాధికారి ఎనగందుల నారాయణ,ముఖ్య సలహాదారులుగా కొక్కుల ప్రదీప్,పడాల రాజ శేఖర్,గౌరీకర్ రాజు,పుప్పాల ఉపేందర్ లను ఎన్నుకున్నారు.తదనంతరం నిర్మల్ బయలుదేరి అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.మున్సిపాలిటీ పరిధిలో ఇదివరకు ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలాలని పరిశీలించి అవి మంజూరు కానీ ఎడల వాటిని రద్దు చేసి పిల్లల భవిష్యతు దృశ్య అందులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని నిర్మించాలని తెలియజేశారు.

## తెలంగాణ వీరుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కు నిర్మల్‌లో ఘన నివాళులు..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ వీరుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని నిర్మల్ జిల్లా రిజిస్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు.శనివారం,తెలంగాణ ముద్దుబిడ్డ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా,నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని జయశంకర్ సార్ కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ,జయశంకర్ సార్ లాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేశారని,ఆ సందర్భంలో ఆంధ్ర పాలకుల చేత ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.అయినప్పటికీ ఆయన మొక్కవోవి దీక్షతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు తన పోరాటాన్ని ఆపలేదని కొనియాడారు.ముఖ్యంగా,తెలంగాణ యువతను,విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించడంలో జయశంకర్ పాత్ర కీలకమని ఆయన అన్నారు.తాను వైద్య విద్య చదువుకునే సమయంలో జయశంకర్ తో కలిసి తెలంగాణ పోరాట కార్యక్రమాల్లో పాల్గొన్నాట్లు గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కో కన్వీనర్లు అశోక్ చారి,సిరికొండ రమేష్,పండరినాథ్,కార్యనిర్వాహక అధ్యక్షుడు మరకంటి జీవన్,ఇతర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు

:అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అంగన్వాడీలలో వసతుల కల్పనకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీలు చిన్నారుల కోసం ప్రాథమిక విద్య కేంద్రాలుగా పనిచేస్తున్నందున,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చెందేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్,ఆటబోమ్మలు ఏర్పాటు చేసి పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని చెప్పారు.నాణ్యమైన,రుచికరమైన ఆహారం క్రమం తప్పకుండా అందించాలని,పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ పరిశుద్ధ్యాన్ని పాటించాలని సూచించారు.పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.వర్షాకాలంలో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిడిపిఓలు నాగమణి,నాగలక్ష్మి ,నాగలక్ష్మి ,సరిత,సమన్వయకర్త నిరంజన్ రెడ్డి,మండలాల పర్యవేక్షకులు,అధికారులు,సిబ్బంది.తదితరులు,పాల్గొన్నారు.

## గుత్తాధిపత్యం కోసం అమెరికా యుద్ధ వాతావరణం సృష్టిస్తుంది

రైతు సంఘం జిల్లా నాయకులు గంగాధర్




**ప్రజాపక్షం/బోధన్:** ప్రపంచంలో పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికంను పట్టించుకోకుండా అమెరికా గుత్తాధిపత్యం కోసం పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోందని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అమెరికా, ఇజ్రాయిల్‌ల దిష్టిబొమ్మను అఖిల భారత రైతు సంఘం నాయకులు దహనం చేశారు. అనంతరం గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. తమ ఆయుధాల అమ్మకం ద్వారా లాభం పొందాలనే కుట్రతోనే ఇజ్రాయిల్‌ను ప్రొత్సహిస్తూ ఇరాన్‌పై డ్రోన్ల ద్వారా దాడులు చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే పాలస్తీనాతో పాటు ఇతర ప్రాంతాల్లో సుమారు 56,000 మందికి పైగా అమాయక ప్రజలు, పసిపిల్లలు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అమెరికా ఇరాన్ అధ్యక్షుడిని తమ చెప్పు చేతల్లోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తుందని అందుకు ఇరాన్ అధ్యక్షుడిని హతమార్చడానికైనా సిద్ధపడుతోందన్నారు. ఫలితంగా ఇరాన్‌పై ఇజ్రాయిల్‌తో దాడులు చేయిస్తూ అమాయకులను బలిగొంటున్నారని గంగాధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మానవ హక్కుల ఉల్లంఘననే అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పార్వతి రాజేశ్వర్, పుట్టి నాగన్న, షేక్ నసీర్, పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, బొంతల సాయిలు, సిద్ధ పోశెట్టితో పాటు పలువురు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని మున్సిపాలిటిలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం ఫుడ్ పెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ వికాస్ మహతో ముఖ్య అతిథిగా హాజరై ఫుడ్ పెస్టీవల్ వేడుకలను ప్రారంభించారు. మహిళలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను సబ్ కలెక్టర్ పరిశీలించారు. వీధి విక్రయదారులు, చిరు వ్యాపారులు తయారు చేసిన తినుబండారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, మహిళలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందూర్ పాఠశాలలో యోగా దినోత్సవం



ప్రజాపక్షం/బోధన్‌ః‌బోధన్ పట్టణంలోని ఇందూర్ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం గంటన్నర పాటు నిర్వహించి ఈ యోగ కార్యక్రమంలో యోగ గురువులు గంగాధర్, అనిల్ సారథ్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ట్రస్మ అధ్యక్షుడు పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ.. ఆధునిక ఆరోవితంలో శారీరక రుగ్మతలతో పాటు మానసిక వలంద్యాన్ని సైతం నివారించగల ఆద్భుతమైన శాస్త్ర విద్యయే యోగ అని పేర్కొన్నారు.సూర్య నమస్కారం, చక్రాసనం, భుజంగాసనం, హలాసనం, శవాసనం తదితర ఆసనాలను విద్యార్థులు అభ్యసించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సాయిలు, సంతోష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..సబ్ కలెక్టర్**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని టిటిడి కల్యాణ మండపంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో సబ్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన ఆసనాలు ఆకట్టుకున్నాయి.



## పలు బాధిత కుటుంబాల పరామర్శ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ శనివారం పరామర్శించారు. మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన జైడి హన్మండ్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సునీల్ కుమార్ శనివారం వారి కుటుంబ సభ్యలను పరామర్శించి, వారికి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. బోగ భూషణ్ వాళ్ల అమ్మ రాజుబాయి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం సునీల్ కుమార్ పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల కొందరు జరిపిన దాడిలో గాయపడ్డ రొయ్యల సురేష్ ను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. మండలంలోని పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబురావు ఇటీవల అడవి పంది దాడిలో గాయపడటంతో ఆయనను సునీల్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని రైతు ఫారం గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేశారని అవసరమైన నిదులు ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి మంజూరు చేయిస్తారని గ్రామస్తులు తెలిపారు.

## పట్టాలిచ్చారు ప్లాట్లు మరిచారు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధోన్‌పాల్ గ్రామంలో 1994 లో ఇందిరమ్మ పథకం కింద సర్వే నంబర్ 222లో 80ప్లాట్లు మంజూరు చేసి పట్టాలు కూడ ఇచ్చారు. కానీ ఇంత వరకు ఎవరికి ప్లాట్లు చూపించలేకపోయారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకపోయిన పట్టించుకున్న దాఖలు లేవని ఇప్పటికైనా ఇప్పుడు కూడా మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కావునా ఇప్పటికైనా ఆనాడు ఇచ్చిన 222 సర్వే నంబర్‌లో ఇల్లు కట్టి ఇవ్వాలని కోరుతూ శనివారం సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా ఎర్గట్ల, మోర్తాడ్ సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు మోర్తాడ్ మండల కార్యాలయానికి తరలివచ్చి మోర్తాడ్ తహసీల్దార్, ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొరుతూ మోర్తాడ్ తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మోర్తాడ్, ఏర్గట్ల మండలాల సంయుక్త కార్యదర్శి జి.కిషన్, లబ్ధిదారులు తిగుళ్ల గంగ పోసాని, తిగుళ్ల భూమగంగు, జమున, సాయమ్మ, గుండ్ల లక్ష్మి , గుండ్ల బాజామ్మ, దూదేకుల మొగుల సాబ్, డోన్‌పాల్ సాయమ్మ, దోన్‌పాల్ గంగాధర్, సురేష్, తిగుళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మండలంలోని మాధవ్‌నగర్ శాఖ మహాసభ రాజేశ్వర్ అధ్యక్షతన రైస్‌మిల్ పిట్టర్స్ ఎఐటియుసి కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభ ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సుధాకర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యారన్నారు. 6 గ్యారెంటీలను అమలు చేయని పక్షంలో ఉద్యమాలు ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రైతులకు రైతు భరోసా ప్రతిఒక్కరికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కరాగ్‌ను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో మాధవ్‌నగర్ సీపీఐ గ్రామ కార్యదర్శిగా రాజేందర్‌ను ఎన్నుకున్నామన్నారు.

## ముక్తకంఠంతో అందరూ యోగాకు యోగ్యత పత్రం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**వైద్యశాస్త్రం నుంచి విజ్ఞాన శాస్త్రం వరకు అందరూ ముక్త కంఠంతో యోగాకు యోగ్యత పత్రం ఇస్తున్నారని యోగా శిక్షకులు పేర్కొన్నారు. శనివారం ఎడపల్లి మండలంలోని ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో గురుకులలో, ఆయుష్, పతంజలి యోగ కేంద్రం ఆధ్వర్యంలో యోగే డే వేడుకలను నిర్వహించారు. అనంతరం పలువురు యోగా శిక్షకులు మాట్లాడుతూ.. యోగాసానాలు అద్భుతమైన శక్తులను వెలికితీసేందుకు దోహదం చేస్తున్నాయన్నారు. పతంజలి మహిర్షి యోగాను ఎనిమిది బాగాలుగా విభజించారని వీటిలో మొదటి ధ్యాన సాధనలో భాస్యంగా సహాయపడితే చివరిమూడు అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులువేసిన యోగానాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు, పీహెచ్‌సి సిబ్బంది, విద్యార్థులు పతంజలి యోగా సభ్యులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్న ఘనత పిఎం మోడీదే

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రపంచంలోని అన్ని దేశాల్లోకెల్లా దేశాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్న ఘనత పిఎం మోడీకి దక్కుతుందని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ పేర్కొన్నారు. శనివారం గౌతంనగర్‌లోని ఎస్సీ మోర్చా నగర శాఖ ఆధ్వర్యంలో 11వ సాల్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏ ఎన్నికల్లో ఉన్నాయినా ఎస్సీ మూర్తి సభ్యులు క్రియాశీలకంగా పని చేయాలని 11 ఏళ్లుగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ఘనత ప్రధాని మోడీకే చెందుతుందన్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ పార్టీ బలోపేతమే దిశగా ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు. ఒకప్పుడు పిఎం తండ్రి ఛాయి అమ్ముతూ చాయ్‌వాలాగా పేరొందిన దేశంలో దేశ ప్రజలు పడుతున్న ఇబ్బందులు కష్టాన్ని గుర్తించి ఆయనకు దక్కిన ప్రధాని అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని అట్టడుగు వర్గాల సమస్యలను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున ప్రతిఒక్కరూ మద్దతు తెలుపాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివప్రసాద్, నాయకులు సందీప్, సాయిరాం, లక్ష్మీ నారాయణ, ప్రతాప్, బాలకృష్ణ, రాజు పాల్గొన్నారు.



## కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ కార్యదర్శులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎల్‌పీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం డీఎల్‌పీవో నాగరాజు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై కలెక్టర్ రివ్యూ నిర్వహించారన్నారు. ఇందిర్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారన్నారు. అలాగే నిర్మాణాలు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని, అలాగే నిర్మాణాలు కొనసాగుతున్న వాటిని వెంటవెంటనే ఆన్‌లైన్ చేసి బిల్లులు చెల్లించే విధంగా చేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచించారన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో శంకర్, ఎంపీవో మన్మోహన్ శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు, ఎఈలు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో పోస్టల్ పథకాలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని తపాలా శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పోస్టల్ పథకాలపై అవగాహన సదస్సును గ్రామ పంచాయతీలో నిర్వహించారు. దీనిలో భాగంగా పోస్ట్ ఆఫీస్‌లో పథకాలు (ఎస్ బి ఆర్ డి ఎస్ ఎస్ ఎ), డిటి, పిపిఎఫ్, ఎంఐఎస్, ఎస్సీ ఎస్ ఎస్) అలాగే గ్రామీణ తపాలా జీవిత భీమా, తపాలా జీవిత బీమా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగింది. పోస్ట్ ఆఫీస్‌లో స్మాల్ సేవింగ్స్ అకౌంట్స్ మొదలుకొని ఇన్సురెన్స్ సుకన్య సంవృద్ధి అకౌంట్, ప్రజా భవిష్య నిధి ఖాతా, ఆధార్ ద్వారా చెల్లింపులు, ప్రమాద బీమా పథకాలు అన్నీ కూడా వివరించారు. ఈకార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సైఫోద్దీన్, ప్రభుత్వ స్కూల్ హెచ్‌ఎం ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం బాలరాజు, సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీకాంత్, ఆర్మూర్ సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీర్ చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్ ఆశ, కార్యకర్తలు ప్రజలు తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటిక భూమి కబ్జా..

**ప్రజాపక్షం/ఎడపల్లి:**రెంజల్ మండలంలోని నీలా క్యాంప్ గ్రామంలోని సర్వే నంబర్ 586లో ఉన్న 9గుంటల హిందూ స్మశాన వాటిక భూమిని కొందరు ఆక్రమించి దున్నడం జరిగింది. ఈ ఆక్రమణను గుర్తించిన స్థానికులు శనివారం రెంజల్ ఎమ్మార్వో శ్రావణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మార్వో శ్రావణ్, బీజేపీ మండల అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, గ్రామ ప్రజలు రమేష్ దాసు రవి తదితరులతో కలిసి స్మశాన వాటిక భూమిని పరిశీలించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వయంగా పరిశీలించిన ఎమ్మార్వో, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ విషయంలో తమ పూర్తి సహకారం ఉంటుందని గ్రామ ప్రజలకు హామీనిచ్చారు.

## జీవితంలో ఒక భాగంగా యోగా ఉండాలి

అర్బన్ ఎమ్మెల్యే, సిపి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ఆర్మూర్ రోడ్డులోని శ్రీరాంగార్డెన్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయూష్ వారి ద్వారా ఏర్పాటు చేయగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, సీపీ సాయిచైతన్య హాజరై మాట్లాడారు. జీవితంలో ఒక భాగంగా యోగా ఉండాలన్నారు. శారీరక, మానసిక అధ్యాత్మిక సమతూల్యతకు దోహదపడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు మన ప్రాచీన భారతీయ పురుషులు మహర్షులు అందించిన వరప్రదాయిని యోగ, యమ, నియమ, ఆసన, ప్రాణాయమ, ప్రత్యాహర, ధరణ, ధ్యాన సమాధి, యోగ అష్టాంగమూలమన్నారు. యోగా అనేది శరీర దృఢత్వానికి మానసిక ప్రశాంతతకు చాలా ఉపయోగకరమైనదన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, క్రీడాకారులు, గురువులు, తిరుపతిరావు, గంగాధర్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రాంచందర్ పాల్గొన్నారు